## క్లుప్తంగా

### బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న గౌరీశంకర్, రమేష్

**తుంగతుర్తి :** మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పూసపల్లి రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో సోమవారం మృతురాలి చిత్రపటానికి రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, సీఎం పీఆర్ఓ హజారి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పూసపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న హెచ్ఎంకు సన్మానం



శివయ్యను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

**మద్దిరాల :** మండల పరిధిలోని చిన్ననెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శివయ్య నూతనకల్లు మండల పరిధిలోని పెద్దనెమిల ప్రభుత్వ పాఠశాలకు బదిలీ కావడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆయనను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, హర్షున్, ఉపేదర్‌రెడ్డి, యాకయ్య, సాల్మన్, ప్రదీప్‌కుమార్, అవిలయ్య, ఉపేందర్, మధు, మల్లు ఉపేందర్‌రెడ్డి, షాబుద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర టౌన్‌షిప్ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**సూర్యాపేటటౌన్ :** జిల్లాకేంద్రంలోని జనగామ క్రాస్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర టౌన్‌షిప్ అభివృద్ధి కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మట్టపల్లి రాధాకృష్ణ, అధ్యక్షుడిగా గిలకత్తుల కేశయ్య, ఉపాధ్యక్షుడిగా డేగల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వరపల్లి అంజయ్య, ఆర్థిక కార్యదర్శిగా కడపర్తి శ్రీనివాసనాయుడు, జాయింట్ సెక్రటరీగా మట్టపల్లి ప్రసాద్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

### మద్దతు ధర పొందాలి



బొల్లంపల్లిలో ధాన్యం కాంటాను ప్రారంభిస్తున్న ఏపీఎం మల్లేష్, తదితరులు

**అర్వపల్లి :** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఏపీఎం మల్లేష్ కోరారు. సోమవారం బొల్లంపల్లిలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసి కేంద్రాలకు తేవాలని సూచించారు. 17శాతం లోపు తేమ ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ పద్మావతి, వీఓఏ పద్మ పాల్గొన్నారు.

### పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**చిలుకూరు :** మండలంలోని ఆచార్యులగూడెం, పోలేనిగూడెం, చెన్నారిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోలేనిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాదె ఆంజనేయులు, యూత్ మాజీ మండల అధ్యక్షుడు లింగయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తూనం నరేష్, ఆచార్యులగూడెం ఉప సర్పంచ్ సారెడ్డి నర్సిరెడ్డి, మత్స్య సొసైటీ చైర్మన్ కాంపాంటి సైదులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యేలు పద్మావతి, వేనేపల్లి చందర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### కార్యకర్తల కుటుంబాలకు అండగా సీపీఎం

**మోతె :** కార్యకర్తల కుటుంబాలకు సీపీఎం అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి అన్నారు. మోతె మండలంలోని రావిపహాడ్ గ్రామంలో సోమవారం నిర్వహించిన దేవరం వెంకటమ్మ దహన సంస్కార కార్యక్రమానికి ఆయన హాజరై ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, మధు, నాగయ్య, మల్సూర్, మాజీ ఎంపీటీసీ పద్మఅచ్చయ్య, లింగయ్య, యలమంచి, తదితరులు పాల్గొన్నారు.

# ‘ఉపాధి’లో ఫీల్డ్ అసిస్టెంట్లేరీ..?

- నూతన పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల కొరత
- పంచాయతీ కార్యదర్శులు, మేట్‌లపై పెరుగుతున్న పనిభారం
- ఇబ్బందులు పడుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది, కూలీలు



పాట్లపహాడ్ గ్రామంలోని నర్సరీలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

**పెన్‌పహాడ్ :** ఉపాధి పనులకు వస్తున్న కూలీల హాజరు, పనులను గుర్తించేందుకు ప్రభుత్వం పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించింది. కానీ పెన్‌పహాడ్ మండలంలోని నూతన పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు, మేట్‌ల ద్వారానే అధికారులు నెట్టుకొస్తున్నారు.

**పెన్‌పహాడ్ మండలంలో పరిస్థితి..**

పెన్‌పహాడ్ మండలంలో 29 పంచాయతీలు ఉండగా వాటిలో ప్రస్తుతం కేవలం 14మంది ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే పనిచేస్తున్నారు. మండలంలో పాత పంచాయతీలు గాజులమల్కాపురం, చీదెళ్ల, ధర్మాపురం గ్రామాలతో పాటు 12 నూతన పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలో మొత్తం 12371 జాబ్‌కార్డులు ఉండగా 22643 మంది కూలీలు ఉన్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

**జోరుగా పనులు..**

హరితహారంలో భాగంగా పలు గ్రామాల నర్సరీల్లో ప్రస్తుతం బ్యాగులు నింపడం, మొక్కలను పెంచేందుకు నీరు పెట్టడం వంటి పనులను రోజు వారీగా కూలీలు చేస్తున్నారు. మూడు నాలుగు చోట్ల ఒకే సమయంలో పనులు జరిగితే ఫీల్డ్ అసిస్టెంట్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**ఉపాధి పొందుతున్నాం**

వ్యవసాయ పనులు లేనప్పుడు ఆర్థిక ఇబ్బందులు మొదలవుతాయి. సరిగ్గా అదే సమయంలో ఉపాధి పనులు కొనసాగడంతో వాటి ద్వారా ఆర్థిక వెసులుబాటు దొరుకుతుంది. మా గ్రామానికి ప్రత్యేకంగా ఫీల్డ్ అసిస్టెంటు లేకపోవడంతో పనుల కల్పన, కూలీల హాజరు విషయంలో కొంత ఇబ్బంది ఉంది. కాబట్టి ప్రత్యేకంగా క్షేత్ర సహాయకుడిని నియమిస్తే ప్రయోజనం ఉంటుంది. - సైదులు, రైతు, తంగెళ్లగూడెం

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం**



నూతన గ్రామ పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక ఇబ్బంది జరుగుతున్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయాం. మారోమారు వారి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం. - రవి, ఏపీఓ

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ నకిరేకంటి రవి

**పెన్‌పహాడ్ :** నవంబర్ 3వ తేదీన పాఠశాలల్లో నిర్వహించే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, జాగ్రత్తగా సీలు వేసి మండల కేంద్రానికి చేర్చే విధంగా ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు వహించాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల రీసోర్స్ భవనంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల సహకారం తీసుకొని ఈ పరీక్షను మూడో తరగతి, ఆరో తరగతి, 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించాలని తెలియజేశారు. నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికలకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగా ఉండే విధంగా చూడాలని, ఏమైనా వసతులు లోపించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ప్రతి రోజు విద్యార్థుల హాజరును యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వస్త్రానాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, శ్రీనివాస్, సీఆర్పీలు సైదయ్య, వహీద్, నాగు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదుకు నేడు చివరి అవకాశం

**అర్వపల్లి :** పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్‌గా నమోదుకు మంగళవారం చివరి అవకాశమని జాజిరెడ్డిగూడెం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. కొత్తగా ఓటు హక్కు పొందడం, ఇతర ప్రాంతానికి ఓటు బదిలీ చేసుకోవడం, వివరాల దిద్దుబాటుకు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు ఓటు హక్కు పొందితే వచ్చే నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభిస్తుందని చెప్పారు. అవసరమైన ధ్రువపత్రాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఎన్నికల్లో స్థానికులకే పట్టం కట్టాలి



అర్వపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్న కడియం రామచంద్రయ్య

**అర్వపల్లి :** తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్థానికులకే పట్టం కట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య కోరారు. సోమవారం అర్వపల్లిలోని శ్రీ యోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయం, సాయిబాబా ఆలయాల్లో పూజలు జరిపిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్వపల్లి వైజంక్షన్‌లో మాట్లాడారు. స్థానికుడినైన తనను ఈ ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ పాలనను దేశ ప్రజలందరూ కోరుకుంటున్నందున ఇక్కడ కూడా బీజేపీని గెలిపించాలన్నారు. దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పేరుతో ఏ ఒక్కరికి పథకాలను మంజూరు చేయకుండా ప్రజలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని విమర్శించారు. నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామన్న బీఆర్ఎస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రచారంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, కూరాకుల వెంకన్న, మల్లెపాక సాయిబాబా, ఎం. యాదగిరి, వై. దీన్‌దయాళ్, కడియం కళ్యాణ్‌చందర్, వివిధ మండలాల అధ్యక్షులు పగిళ్ల శంకర్, స్వామి, హనుమంతు, చిరంజీవి, మహేందర్, సాగర్, సంజీవరెడ్డి, సోమన్న, రమేష్, ఝాన్సీరాణి, నాయకులు కూర శంకర్, జిన్నె అశ్విన్, నల్లు దుశ్యంత్‌రెడ్డి, మారపాక రాములు, బైరబోయిన నాగయ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నాగారం :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలమకంటి సోమన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే.వలీ, జక్కిలి నరేష్, ఎస్‌కే.హుస్సేన్, అక్బర్‌పాష, నరేష్, నాతి మధు, సంపత్, గంట మహంకాళి, కొలిపాక సాయికుమార్ ఉన్నారు.

### డ్రై పోర్టు హామీపై హర్షం

**నడిగూడెం :** కోదాడ నియోజవర్గంలో డ్రై పోర్టు ప్రతిపాదనను పరిశీలిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం పట్ల ఎన్ఆర్ఐ జలగం సుధీర్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నడిగూడెంలోని 190 సర్వే భూముల్లో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలని 2015– 16 నుంచి ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. డ్రైపోర్టు ఏర్పాటు చేస్తే నడిగూడెం, మునగాల, కోదాడ మండలాల యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి



పెన్‌పహాడ్ : ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు



ఆత్మకూర్ (ఎస్) : నేరెళ్ల వెంకన్నకు పార్టీ కండువా కప్పుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

**పెన్‌పహాడ్ :** తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జానారెడ్డినగర్, మహ్మదాపురం, మేఘ్యా తండా, ధర్మాపురం, భక్తాళాపురం, రంగయ్యగూడెం తదితర గ్రామాల్లో ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తే ఎక్కడ బీజేపీకి మంచిపేరు వస్తుందోనని సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. సూర్యాపేట జిల్లాకు రైల్వే మార్గం రావడానికి, జాతీయ రహదారిపై అండర్ పాసులు నిర్మించడానికి, ఆరు లైన్లగా జాతీయ రహదారి మార్చడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తనకు ఎమ్మెల్యే అనే ఆయుధాన్ని ఇవ్వాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజాక్షేత్రంలో ఓటమి తథ్యమని తెలిపారు. మహ్మదాపురంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరడంతో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల రాములు, కర్నాటి కిషన్, పోకల వెంకటేశ్వర్లు, గజ్జల వెంకట్‌రెడ్డి, కట్కూరి కార్తీక్‌రెడ్డి, తూముల సాయి, వీరన్న, మధు, వెంకన్న, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీలో చేరిన వైస్ ఎంపీపీ**

**ఆత్మకూరు (ఎస్) :** బీఆర్ఎస్‌కు చెందిన వైస్ ఎంపీపీ, కందగట్లకు చెందిన ముఖ్య నాయకుడు నేరెళ్ల వెంకన్న సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నేరెళ్ల వెంకన్న మాట్లాడారు. మంత్రి జగదీష్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని.. నాయకులను, కార్యకర్తలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఆయనతోపాటు కందగట్ల ర్డు మెంబరు గోగుల మధు, బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి సకినాల వెంకన్న, మన్నెం వెంకన్న తదితరులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, పాటి కరుణాకర్ రెడ్డి, వెంకటరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎండీ అస్లం పాల్గొన్నారు.

## గుండెపోటుతో రమేష్‌రెడ్డి అనుచరుడి మృతి



హైదరాబాద్‌లో నామా ప్రవీణ్ మృతదేహం వద్ద విలపిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

**భానుపురి :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, 43వ వార్డు కౌన్సిలర్ నామా అరుణ భర్త నామా ప్రవీణ్ సోమవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. పటేల్ రమేష్‌రెడ్డికి టికెట్ విషయమై కొంత కాలంగా ముఖ్య అనుచరులు ఆయనతో పాటు ఢిల్లీకి వెళ్లడం, రావడం జరుగుతోంది. ఇదే క్రమంలో రెండురోజుల క్రితం ఢిల్లీ నుంచి వచ్చిన నామా ప్రవీణ్ హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉంటున్నాడు. సోమవారం ఉదయం అతడు గుండెపోటుకు గురయ్యాడు. హుటాహుటిన ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. హైదరాబాద్‌లోనే ఉన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఈ విషయం తెలుసుకున్న వెంటనే హాస్పిటల్ వెళ్లారు. నామా ప్రవీణ్ మృతిచెందిన విషయం తెలిసి బోరున విలపించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చాడు. కాగా నామా ప్రవీణ్ అంత్యక్రియలు చివ్వెంల మండలం గాయంవారిగూడెంలో మంగళవారం జరగనున్నట్లు తెలిసింది.

## బహుజన బిడ్డకు అండగా ఉండాలి



భానుపురి : పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న జానయ్య యాదవ్




చివ్వెంల : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న సర్పంచ్ సునీత

**భానుపురి :** సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన తనను శాసన సభ్యుడిగా గెలిపించి బహుజనవాదానికి ప్రజలంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందని బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, బీజేపీ సూర్యాపేట జిల్లా మైనార్టీ నాయకుడు మీరు అక్బర్‌ల ఆధ్వర్యంలో సుమారు 300 మంది బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గంలో దొరల పాలన సాగుతుందని, నియంతృత్వ పోకడలను ప్రశ్నించిన తనపై అక్రమ కేసులు బనాయించి బదనాం చేసే ప్రయత్నం జరిగిందన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, బహుజన వాదంతో సూర్యాపేట జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఎస్పీలో భారీగా చేరికలు**

**చివ్వెంల :** మండల పరిధిలోని ఐలాపురం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం సర్పంచ్ బోడపట్ల సునీత ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వట్టె రేణుక, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**అర్వపల్లి :** ఎమ్మెల్యే కిషోర్‌ను మూడోసారి గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గమంతా దళితబంధు పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించడాన్ని హర్షిస్తూ సోమవారం కొమ్మాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామంలో దళితులందరూ బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, గంగదెరి శ్రీనివాస్, సూరారపు నాగయ్య, సైదులు, అర్జున్, శ్రీను, పరమేష్, శంకర్, ముత్తయ్య, వెంకటయ్య, స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్



సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

**కోదాడఅర్బన్ :** బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్ అని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం కోదాడలోని బీసీ సంఘం నియోజకవర్గ నాయకుడు డాక్టర్ అనంతారపు బ్రహ్మం కార్యాలయంలో నిర్వహించిన బీసీ సంఘం నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం కోదాడకు వచ్చిన సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తానని హామీ ఇవ్వడం హర్షణీయమని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజలందరూ ఏకమై బొల్లం మల్లయ్యను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, షేక్ రహీం, గట్ల కోటేశ్వరరావు, గోపాల్, రాధాకృష్ణ, గుండెల సూర్యం, ముస్తఫా, నాగేశ్వరరావు, విక్రమ్, అజయ్, నర్సింహారావు పాల్గొన్నారు.

## ఊపందుకున్న వరి కోతలు



నాగారంలో వరికోస్తున్న యంత్రం



పసునూర్‌లో కోత దశకు వచ్చిన వరిచేను

- వర్షాలు పడుతుండడంతో ఆందోళన చెందుతున్న రైతులు
- వరికోత యంత్రాలకు పెరిగిన డిమాండ్
- పంటకోతల్లో రైతులు బిజీ బిజీ

**నాగారం :** మండలంలో వరికోతలు ఊపందుకున్నాయి. ఎక్కడ చూసిన వరిపంటను నూర్పిడి చేసే పనుల్లో రైతులు నిమగ్నమైనారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో నాగారం మండలంలో రైతులు 27,000 ఎకరాల్లో వివిధ పంటలను సాగుచేస్తున్నారు. ఇందులో అధికంగా 19,000 ఎకరాల్లో వరి, 4700 ఎకరాల్లో పత్తి, 3,300 ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారు. మండలంలో ప్రధాన పంట అయిన వరి కోతదశకు రావడంతో రైతులంతా వరికోతలు ప్రారంభించారు. దీంతో వరికోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది. పెరిగిన డీజిల్ ధరలకు తోడు, రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని హార్వెస్టర్ల యజమానులు ధరలు పెంచుతున్నారు.

**వర్షంతో ఆందోళన..**

మండలంలో శనివారం రాత్రి వర్షం కురిసింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షానికి మండలంలో స్వల్పంగా వరి పంటలు దెబ్బతిని నేలకొరిగాయి. ఇంకా వర్షాలు కురిస్తే చేతికొచ్చిన పంటలను నష్టపోతామని రైతులు అంటున్నారు. శనివారం రాత్రి కురిసిన ఒక్క వర్షానికే వరి పంటలు నేలకొరడం, వడ్లు రాలడం, ఐకేపీల్లోని ధాన్యం తడిసి పోవడం లాంటి ఘటనలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మండలంలో ఐకేపీలను పేరుకే ప్రారంభించారు కాని నేటికీ వడ్ల కాంటాలు చేపట్టలేదు. త్వరగా కాంటాలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

**వర్షాలు కురిస్తే నష్టమే..**



ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంట చేతికందే సమయంలో వర్షాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. శనివారం రాత్రి కురిసిన వర్షానికి వరిచేను నేలకొరిగి, ధాన్యం గింజలు రాలాయి. ఇకపై ఇలాంటి వర్షాలు కురిస్తే రైతులకు తీవ్ర నష్టం తప్పదు. - సంకటి వెంకటేశ్వర్లు, రైతు, పసునూర్

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నాగారం : ఫణిగిరిలో ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అర్వపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న జెడ్పీటీసీ వీరప్రసాద్

**నాగారం :** తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను ప్రజలు మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. సోమవారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని అన్నారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, ఎర్ర నరేష్, అందె జాన్‌సైదులు, ఎర్ర అశోక్ పాల్గొన్నారు.

**అర్వపల్లి :** తుంగతుర్తి ఎమ్మెల్యేగా కిషోర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. అర్వపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు మామిడి బొందయ్య, కదారి నాగేంద్ర, బొబ్బలి వెంకన్న, లక్ష్మయ్యలతో పాటు కొంతమంది సోమవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, దేవస్థాన చైర్మన్ సీహెచ్. విద్యాసాగర్, కాపా వెంకటేశ్వర్‌రావు, కదారి నరేష్‌యాదవ్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**నడిగూడెం :** నడిగూడెం మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు పుల్లూరి రాముకు అదే గ్రామానికి చెందిన కుక్కడపు సతీష్ సోమవారం ఆర్థికసాయం అందజేశారు. అతడికి రెండు వేల రూపాయలు ఇచ్చి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్, నాయకులు కత్తి విజయ్, దున్నా రాజు, తదితరులు పాల్గొన్నారు.

### బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయం

**మోతె :** బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోపి అన్నారు. సోమవారం మండలంలోని అన్నారిగూడెం, కరక్కాలయలగూడెం, విభళాపురం, తుమ్మగూడెం, గోపతండా గ్రామాల్లో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కోదాడ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపినాథ్, సాయి, నాగరాజు, మహేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీకి పొత్తు అవసరం లేదు

**కోదాడఅర్బన్ :** కోదాడలో బీజేపీకి సొంతంగా పోటీ చేసే సత్తా ఉందని, ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. సోమవారం కోదాడలో బీజేపీ నాయకురాలు నూనె సులోచన ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోదాడలో జనసేనతో కానీ ఇతర పార్టీలతో కానీ పొత్తు పెట్టుకుని పోటీ చేయాల్సిన అవసరం కోదాడ బీజేపీకి లేదని వారు స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని అధిష్టానం ఇప్పటికే ప్రకటించిందని, బీజేపీ గెలుపు కోదాడ నుంచే ప్రారంభం అవుతుందని అన్నారు. కోదాడలో బీజేపీ బలంగా ఉందని స్పష్టం చేశారు. కోదాడలో బీజేపీ నుంచి వడ్డెర కులానికి చెందిన ఒర్సు వెలంగి రాజు పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కనగాల వెంకట్రామయ్య, భద్రంరాజు కృష్ణప్రసాద్, చిలుకూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం :** మండలంలోని చాకిరాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకపోతుల నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేకూరు శివ, ఉపాధ్యక్షుడిగా గంటిపంగు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శులుగా మాతంగి శ్రీను, యాతాకుల వెంకన్న, కోశాధికారిగా చేకూరు నాగరాజు, కార్యదర్శులుగా యాతాకుల అంజి, నూకపంగు లింగస్వామితో పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యాతాకుల సునీల్, ఉపాధ్యక్షుడిగా చేకూరు మహేష్‌తోపాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

### యూత్ కాంగ్రెస్ ప్రచారం

**మునగాల :** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి పద్మావతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఈదులవాగు తండా, నేలమర్రి, వెంకట్రాంపురం, తాడువాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సారెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు.